క్లుప్తంగా

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన గౌడ సంఘం నాయకులు



తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ బాలకృష్ణ మాట్లాడుతూ.. కంఠమహేశ్వరస్వామి ఆలయానికి ప్రహరీ నిర్మించేందుకు నిధులను మంజూరు చేయాలని కోరగా, రూ.5లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

క్రీడల్లో రాణించాలి



కేసముద్రం: చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలని, అప్పుడే బంగారు భవిష్యత్ ఉంటుందని ఎస్సై మురళీధర్‌రాజు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధి వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో 8వ రాష్ట్రస్థాయి సీనియర్స్, జూనియర్స్ మహిళ, పురుషుల విభాగంలో జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వేం వాసుదేవారెడ్డి, సురేష్, కొప్పుల శంకర్, ఎలేందర్, రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

దుర్గామాత ఊరేగింపు



మహబూబాబాద్ రూరల్: దేవీశరన్నవరాత్రి వేడుకల నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర బజారు శ్రీదేవి శరన్నవరాత్రి కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి అమ్మవారిని బ్యాండు వాయిద్యాలు, మంగళహారతులు, కోలాటాల మధ్య మహిళలు భక్తిశ్రద్ధలతో ఆదివారం ఊరేగింపు నిర్వహించారు.

పారిశుద్ధ్య లోపంతో ప్రజలకు ఇబ్బందులు

నెహ్రూసెంటర్: పట్టణంలో పారిశుద్ధ్య లోపం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పండుగ వేళ పారిశుద్ధ్య నివారణకు చర్యలు చేపట్టాలని సీపీఐ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో ఆదివారం ఆయన పర్యటించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, ఎండీ మహమూద్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

నెహ్రూసెంటర్: విద్యుత్ కాంట్రాక్టర్లు సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ కాంట్రాక్టర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందు సైదులు అన్నారు. విద్యుత్ కాంట్రాక్టర్లు చేపట్టిన సమ్మె ఆదివారానికి 6వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ పనులను నిలిపివేసి సమ్మె చేస్తున్నామని, విద్యుత్ సంస్థ సీఎండీ, ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. చాలా ఏళ్లుగా విద్యుత్ పనులకు సంబంధించిన రేట్లు పెంచలేదని, పెండింగ్ బిల్లులను వెంట వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. విద్యుత్ పనులను ఎక్కడిక్కడ నిలిపివేశామని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఎస్టీ జాబితానుంచి తొలగించాలి



గంగారం: చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, ఏటీఎఫ్ రాష్ట్ర బాధ్యుడు చాట్ల నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని కామారం గ్రామంలో మూడుగుంపుల దొర, పటేళ్లు, విద్యార్థి సంఘాలు, స్థానిక ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీల ఇలవేల్పు శ్రీశ్రీ గాదె రాజు ఆశీస్సులతో చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కల్తి ఎల్లయ్య, ఏనుగు నారాయణ, బర్ల రవి, మాజీ సర్పంచ్ కాంతారావు, మాజీ ఉపసర్పంచ్ బర్ల రాంభూపాల్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: సెవెన్ హిల్స్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కురవి: బతుకమ్మ ఆడుదుతున్న మహిళలు



కేసముద్రం: బతుకమ్మల వద్ద ఆటాపాటలతో సందడి చేస్తున్న మహిళలు



వైభవంగా పూల పండుగ

తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో సందడి చేశారు. మహిళలు తీరొక్క పూలను సేకరించి, ఇళ్లల్లో బతుకమ్మలను పేర్చి, పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయాల్లో, గ్రామ చెరువుల వద్ద బతుకమ్మలను ఉంచి, ఆటాపాటలతో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



మరిపెడ: బతుకమ్మల వద్ద పాటలు పాడుతున్న మహిళలు



కేసముద్రం: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



మహబూబాబాద్ రూరల్: బతుకమ్మ పేర్చుతున్న మహిళలు



మనుకోటలో బతుకమ్మలతో బయలు దేరిన మహిళలు



నెహ్రూసెంటర్: బతుకమ్మతో మహిళలు



పెద్దవంగరలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



గూడూరు శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో..



దోర్నకల్‌లో బతుకమ్మ వేడుకలు



మానుకోటలో బతుకమ్మతో మహిళ



మానుకోటలో బతుకమ్మలతో యువతులు





చిన్నగూడూరులో బతుకమ్మతో చిన్నారి



దంతాలపల్లి: కుమ్మరికుంట్ల గ్రామంలో ..



బయ్యారం శివాలయం వద్ద..



తొర్రూరు: బతుకమ్మ వేడుకల్లో మహిళలు



తొర్రూరు రూరల్: చెర్లపాలెంలో..



నర్సింహులపేటలో..



నెల్లికుదురు చిన్ననాగారంలో బతుకమ్మలతో..



గార్లలోని శివాలయం ప్రాంగణంలో..

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: ఈనెల 25, 26 తేదీల్లో సూర్యాపేట జిల్లా కోదాడలో జరుగనున్న ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి భట్టు చైతన్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో పీవైఎల్ జిల్లా ముఖ్యనేతల సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు నిర్వహించనున్న తరగతుల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పోరాటాలు, సంఘ బలోపేతంపై శిక్షణ ఉంటుందన్నారు. సంఘం సభ్యులు, యువకులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.



మాట్లాడుతున్న చైతన్య

ఈ సమావేశంలో సంఘం నాయకులు మురళీ, విజయ్, బాలకృష్ణ, సుష్మంత్, తదితరులు పాల్గొన్నారు.

28న లంబాడీల ఆత్మగౌరవ సభ



కురవి: అభివాదం చేస్తున్న సంఘం నాయకులు

కురవి: మానుకోటలో ఈనెల 28న జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని లంబాడ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు గుగులోత్ రవినాయక్, వెంకన్న, రమేష్ నాయక్, గుగులోత్ బీమానాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. లంబాడీల రిజర్వేషన్ తీసివేయాలని కోరడం అవివేకం అన్నారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన రిజర్వేషన్ తీసివేయడం కుదరదని, రాజకీయం కోసం చేయడం మానుకోవాలని, గిరిజనులందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బానోత్ రమేష్, మాలోత్ సూర్యనాయక్, బోడ శ్రీనునాయక్, రాజునాయక్, రమేశ్ నాయక్, యుంగేంధర్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: ఈనెల 28న జిల్లా కేంద్రంలో చేపట్టిన లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ఎల్ జేఏసీ కోకన్వీనర్ ఆంగోతు ధర్మానాయక్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం లంబాడీల జాక్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భూక్య సురేష్‌నాయక్, బానోతు రామన్ననాయక్, గోపీనాథ్, వీరన్న, మంగీలాల్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: ఈనెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ బహిరంగ సభను జయప్రదం చేయాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని ఆయా తండాల్లో లంబాడ నాయకులతో సమావేశం నిర్వహించి కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కర్రె ధారాసింగ్, చిరంజీవి, మంగీలాల్, యాకీ హుస్సేన్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో 584 మండలాల యాత్రలో భాగంగా ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరులైన ఉద్యమకారులకు బియ్యం ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. పూజాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకలు వీరస్వామి, సురేందర్ రెడ్డి, రజనీకాంత్, జానకీరెడ్డి, జగన్, దయానంద్, శివకుమార్, పాపయ్య, కృష్ణ పాల్గొన్నారు.



మహబూబాబాద్: అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

కేసముద్రం: తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అన్నారు. ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర ఆదివారం మున్సిపాలిటీ కేంద్రానికి చేరుకుంది. కార్యక్రమంలో మోడెం రవీందర్‌గౌడ్, దండు శ్రీనివాస్, దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, అంకూస్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విగ్రహ ప్రాంగణం పరిశీలన

మరిపెడ రూరల్: మండలంలోని పురుషోత్తమాయగూడెంలో ఈనెల 23న ఆవిష్కరించనున్న దివంగత నూకల నరేష్‌రెడ్డి విగ్రహ ప్రాంగణాన్ని తొర్రూరు డీఎస్పీ కృష్ణకిషోర్ ఆదివారం పరిశీలించారు. ఈనెల 23న మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా విగ్రహం ఆవిష్కరించనున్నారు. కార్యక్రమంలో నూకల అభినవ్ రెడ్డి, పానుగోతు రాంలాలు పాల్గొన్నారు.

విలీన సభను జయప్రదం చేయండి

బయ్యారం: ఈనెల 24న బయ్యారంలో నిర్వహించనున్న రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కంబాలపల్లిలో ఆదివారం విలీనసభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చిరాములు, భిక్షం, రాంబాబు, కృష్ణ, సీతారాములు, పాపయ్య పాల్గొన్నారు.

శ్రమదానం

తొర్రూరు రూరల్: గ్రామ అభివృద్ధి కోసం కొనసాగుతున్న ప్రజాసేవ కార్యక్రమాల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతోపాటు అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజనేయులు కోరారు. ఆదివారం మండలంలోని చింతలపల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్స్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నివారణ కోసం కొనసాగుతున్న శ్రమదాన కార్యక్రమాన్ని సందర్శించారు.

సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు

మరిపెడ రూరల్: మండలంలోని వీరారం గ్రామ మాజీ సర్పంచ్ దుస్సా నర్సయ్య తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ప్రస్తుతం గ్రామాల్లో సర్పంచుల పాలన లేక ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టి వేశాయి. అదేవిధంగా దసరా పండుగను పురస్కరించుకుని స్పందించిన మాజీ సర్పంచ్ తన సొంత ఖర్చులు వెచ్చించి ఆదివారం గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేయించాడు.

ఎంబీబీఎస్‌లో సీటు పొందిన విద్యార్థి

తొర్రూరు రూరల్: మండలంలోని నాంచారీమడూరు గ్రామంలోని దళిత కుటుంబానికి చెందిన నిరుపేద విద్యార్థి ఎంబీబీఎస్‌లో సీట్ సాధించాడు. సంకినేని శ్రీనివాస్–స్వరూప దంపతుల కుమారుడు సంకినేని శివాజీ విద్యార్థి ఆల్ ఇండియా నీట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో ఎస్సీ కేటగిరిలో 192 ర్యాంక్ సాధించి సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్ పొందాడు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిపై దాడి.. కేసు నమోదు

బయ్యారం: బయ్యారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాసరెడ్డిపై ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బయ్యారంలోని డీసీసీబీ బ్యాంకు ఆవరణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వి.శ్రీనివాస్, చంద్రారెడ్డి, నాగరాజు, వెంకటపతిలు తనపై దాడి చేసి తీవ్రంగా కొట్టారన్నారు. సోషల్ మీడియాలో సొసైటీ మాజీ చైర్మన్ మధుకర్‌రెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతావా అంటూ తనపై దాడి చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దాడి ఘటనలో ప్రమేయమున్న ఐదుగురు వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

యువకుడిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన యువకుడిపై కేసు నమోదు చేశామని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఓ తండాకు చెందిన నవీన్ అనే యువకుడు ఓ సమస్యపై టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. ఆ సమస్య విషయంలో విచారణ చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి వీరంగం సృష్టించి పోలీసు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించాడన్నారు. దీంతో కానిస్టేబుల్ మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుడిపై కేసు నమోదు చేశామని సీఐ పేర్కొన్నారు.

జోరు వర్షంలోనూ.. కోలాటం

గూడూరు: మండల కేంద్రంలో ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమైంది. మహిళలు, యువతులు, చిన్నారులు పూలతో పేర్చిన బతుకమ్మలతో అందంగా తయారై సనాతన శివాలయం చేరుకున్నారు. ఓ అరగంట తరువాత ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం మొదలైంది. భయపడకుండా డీజే సౌండ్‌లో వస్తున్న బతుకమ్మ పాటలకు సుమారు అరగంటకు పైగా కోలాటమాడటం విశేషం.

అన్నప్రసాదాల ప్యాకెట్ల పంపిణీ

గార్ల: పితృ అమావాస్య సందర్భంగా శ్రీరామ దండు 108 కమిటీ నిర్వాహకులు ఆదివారం గార్లలో 100మంది నిరుపేదలకు అన్నప్రసాదాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కట్టా రమేష్, జితేందర్ అగర్వాల్, కొదుమూరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడు

తొర్రూరు: స్వాతంత్రోద్యమం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడని పోపా జిల్లా అధ్యక్షుడు బుదారపు శ్రీనివాస్ అన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు, ప్రతినిధులు గడ్డం ఈశ్వర్, కస్తూరి పులేందర్, చందా రవీందర్ పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి అంబేడ్కర్ సెంటర్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, కొలిపాక వెంకన్న, గుగులోతు దస్రూనాయక్, చాగంటి కిషన్ పాల్గొన్నారు.



తొర్రూరు: కొండా లక్ష్మణ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం బాధ్యులు

భార్యను వేధించిన భర్తపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: భార్యను వేధించిన భర్తపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన ఊడుగుల గీతాంజలి ఆమె భర్త రఘువీర్ కొంతకాలం నుంచి ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆమె కొద్ది రోజుల క్రితం తమ కుమార్తె వద్దకు వెళ్లి ఇంటికి రాగా భర్త రఘువీర్ ఘర్షణకు దిగి ఆమెపై చేయి చేసుకున్నాడు. దీంతో బాధితురాలు తన భర్తపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు.

మాజీ ఉపసర్పంచ్ మృతి

గార్ల: మండలంలోని సేరిపురం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ వట్టం వెంకన్న (51) ఆదివారం తెల్లవారుజామున స్వగ్రామంలో మృతిచెందాడు. కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. మృతుడికి భార్య, ఒక కూతురు ఉన్నారు.